

పాఠకులకు, ప్రకటనకర్తలకు,
79వ స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు...
మేనేజింగ్ డైరెక్టర్: రజిని పగిళ్ళ

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక


epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్ 15.08.2025 | 24 క్యారెట్లు 10,135.00 | కిలో వెండి 1,26,000 | 27 °C | సంపుటి:3 | సంచిక:228

www.vishalabharati.com




విశాలభారతి, స్టేట్ బ్యూరో: మంచిర్యాల జిల్లాలో యూరియా కోసం రైతులు తిప్పలు పడుతున్నారు. చెప్పులు క్యూలో పెట్టి రైతులు నిరీక్షిస్తున్నారు. మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణంలోని వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద పాదరక్షలను లైన్‌లో ఉంచి రైతులు పడిగాపులు కాస్తున్నారు. గురువారం యూరియా పంపిణీ చేస్తారనే సమాచారంతో మండలంలోని రైతులు వ్యవసాయ మారెట్‌కు పెద్ద ఎత్తున తరలివచ్చారు. దీంతో నిర్వాహకులు క్యూలో నిలబడాలని సూచించారు. వృద్ధులు, మహిళలు క్యూలో నిలబడలేక చెప్పులు క్యూలో పెట్టి మరీ పక్కకువెళ్లి కూర్చున్నారు. వారం రోజులుగా యూరియా కోసం సొసైటీ వద్ద పడిగాపులు కాస్తున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




# యూరియా కోసం రైతుల గోస..!

రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వానాకాలం పంట సాగు ప్రారంభమైంది

- పొలాల్లో వ్యవసాయ పనుల్లో నిమగ్నం కావాల్సిన అన్నదాతలు
- యూరియా కోసం వ్యవసాయ కేంద్రాల వద్ద క్యూలైన్లలో పడిగాపులు
- యూరియా చేతికొచ్చేది ఎన్నడోనని చింతిస్తున్నారు
- మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణంలో రైతులు తీవ్ర అవస్థలు
- చెప్పులు క్యూలో పెట్టి రైతులు నిరీక్షిస్తున్నారు
- వారం రోజులుగా యూరియా కోసం సొసైటీ వద్ద పడిగాపులు
- యూరియాను పక్కదారి పట్టిస్తున్నారని రైతులు ఆరోపించారు

2లో




## స్వాతంత్య్ర దినోత్సవ ఏర్పాట్లలో అపశ్రుతి

- స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లలో విషాద ఘటనలు చోటుచేసుకున్నాయి
- ముగ్గురు విద్యార్థులు, ఒక అటెండర్‌కు కరెంట్ షాక్ తగిలింది
- జెండా రాడ్‌ను కిందికి తెస్తుండగా ఈ ప్రమాదం సంభవించింది
- గాయపడిన నలుగురినీ వెంటనే మహదేవ్‌పూర్ ఆసుపత్రికి తరలించారు
- మెరుగైన చికిత్స కోసం భూపాలపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు
- ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు పాటించాలి

విశాలభారతి, స్టేట్ బ్యూరో: స్వాతంత్ర దినోత్సవ వేడుకల కోసం జరుగుతున్న ఏర్పాట్లలో రెండు వేర్వేరు చోట్ల విషాదకర సంఘటనలు చోటుచేసుకున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మహాదేవ్‌పూర్ ప్రభుత్వ పాఠశాలలో ముగ్గురు విద్యార్థులు, ఒక అటెండర్‌కు కరెంట్ షాక్ తగిలింది. స్వాతంత్ర దినోత్సవ వేడుకల కోసం పాఠశాల భవనంపై ఉన్న జెండా రాడ్‌ను కిందికి తెస్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. గాయపడిన నలుగురినీ వెంటనే మహదేవ్‌పూర్ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం వారిని భూపాలపల్లి జిల్లా ఆసుపత్రికి

... మిగతా 2 లో



తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది

### ప్రతి జిల్లాకు కోటి రూపాయలు

4లో



రేవంత్ సర్కార్ హైదరాబాద్‌లో హైడ్రా వ్యవస్థను తీసుకువచ్చింది

### హైడ్రా మీరేమైనా యుద్ధానికి వెళ్తున్నారా..?

2లో



రాహుల్ గాంధీ రాజీనామా చేస్తే బ్యాలెట్ ద్వారా ఎన్నికలు

- దేశ రాజకీయాల్లో ఓటు చోరీపై హెూరాహెూరీ ఫైట్ నడుస్తోంది
- బీజేపీతో కలిసి ఎన్నికల కమిషన్ ఓటు చోరీకు పాల్పడుతోంది

2లో

### వణుకుతున్న భాగ్యనగరం

- వర్షాల నేపథ్యంలో భాగ్యనగరం భయంతో వణుకుతోంది
- వర్షాల ధాటికి హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి
- లోతట్టు ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయి



2లో






# యూరియా కోసం రైతుల గోస..!

- రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వానాకాలం పంట సాగు ప్రారంభమైంది
- పొలాల్లో వ్యవసాయ పనుల్లో నిమగ్నం కావాల్సిన అన్నదాతలు
- యూరియా కోసం వ్యవసాయ కేంద్రాల వద్ద క్యూలైన్లలో పడిగాపులు
- యూరియా చేతికొచ్చేది ఎన్నడోనని చింతిస్తున్నారు
- మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణంలో రైతులు తీవ్ర అవస్థలు
- చెప్పులు క్యూలో పెట్టి రైతులు నిరీక్షిస్తున్నారు
- వారం రోజులుగా యూరియా కోసం సొసైటీ వద్ద పడిగాపులు



రైతులకు అందించాల్సిన యూరియా బస్తాలను వ్యవసాయ శాఖ అధికారులు, సొసైటీ వారు ధనాపేక్షతో పక్కదారి పట్టిస్తున్నారని రైతులు ఆరోపించారు. మహారాష్ట్రకు యూరియా అక్రమంగా రవాణా జరుగుతోందని, దీంతో చెన్నూర్‌లో యూరియా కొరత తీవ్రంగా ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా అక్రమ రవాణా జరుగుతున్నా అడ్డుకట్ట వేయాల్సిన వ్యవసాయ శాఖ అధికారులు, పాలకులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని రైతులు దుయ్యబట్టారు. మండలంలో జరుగుతున్న యూరియా అక్రమాలను అరికట్టి రైతులకు అవసరమైన యూరియాను రైతులకు అందేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఇది ఒక్క మంచిర్యాలకు సంబంధించిన సమస్యే కాదని రాష్ట్రవ్యాప్తంగా ఇలానే ఉందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ప్రభుత్వాని చేతకానితనం వల్లే ఇలాంటి సమస్య వస్తోందని మండిపడింది. ఈ మేరకు మాజీ మంత్రి హరీష్‌రావు కరీంనగర్‌లో బారులు తీరిన రైతుల ఫోటోలను సోషల్ మీడియాలో పోస్టు చేశారు. విత్తనాలు వేసిన రైతులు ఎరువుల కోసం షాపుల ముందు పడిగాపులు పడుతున్నా ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. ఓ పత్రికలో వచ్చిన వార్తను పోస్టు చేసి ప్రభుత్వపై విమర్శలు చేశారు. మార్పు అంటే ఇదేనా అంటూ నిలదీశారు. బీఆర్ఎస్ హాయంలో సక్రమంగా దొరికిన ఎరువులు ఇప్పుడు ఎందుకు దొరకడం లేదని అనుమానం వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో యూరియా కొరత, రైతుల పడిగాపులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ '%శ%' (ట్విట్టర్) వేదికగా ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. విత్తనాలు వేసిన రైతులు ఎరువుల కోసం షాపుల ఎదుట నిరీక్షిస్తున్నారని ఆరోపించారు. సాగు పనులు వదిలి సొసైటీల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారని మండిపడ్డారు. ఒక్క బస్తా కోసం ఉదయం నుంచి రాత్రి వరకూ నిద్రాహారాలు మాని నిరీక్షిస్తున్నారని ధ్వజమెత్తారు.

క్యూలో ఉన్నోళ్లకు సైతం ఎరువుల బస్తాలు దొరక్కపోవడంతో చివరికి నిరాశతో వెనుదిరిగిపోతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విరివిగా దొరికిన ఎరువులు.. కాంగ్రెస్ హయాంలో కనీసం ఒక్క బస్తా కూడా దొరక్కపోవడం ముమ్మాటికీ రేవంత్ సర్కార్ వైఫల్యమేనని కేటీఆర్ ట్వీట్ చేశారు.

# రాహుల్ గాంధీ రాజీనామా చేస్తే బ్యాలెట్ ద్వారా ఎన్నికలు



- దేశ రాజకీయాల్లో ఓటు చోరీపై హెూరాహెూరీ ఫైట్ నడుస్తోంది
- బీజేపీతో కలిసి ఎన్నికల కమిషన్ ఓటు చోరీకు పాల్పడుతోంది
- రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు ఒక్కసారిగా అలజడి రేపాయి రాహుల్ వర్సెస్ ఈసీ మధ్య బిగ్ ఫైట్ నడుస్తుందనే చెప్పాలి
- తాజాగా బీజేపీ చేసిన ఆరోపణలు సంచలనంగా మారాయి
- మేమూ ఎంక్వైయిరీ ఎంపీ రఘునందన్ రావు కామెంట్స్ చేశారు
- రాయబరేలీలోనే 2 లక్షల ఓట్ల అవకతవకలు జరిగాయన్నారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
దేశ రాజకీయాల్లో ఓటు చోరీపై హెూరాహెూరీ ఫైట్ నడుస్తోంది. బీజేపీతో కలిసి ఎన్నికల కమిషన్ ఓటు చోరీకు పాల్పడుతోందని లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు ఒక్క సారిగా అలజడి రేపగా ఈ ఆరోపణలకు కట్టుబడి డిక్లరేషన్ ఇస్తారా అంటూ ఈసీ కౌంటర్ ఇస్తోంది. రాహుల్ వర్సెస్ ఈసీ మధ్య బిగ్ ఫైట్ నడుస్తున్న ఈ క్రమంలో తాజాగా బీజేపీ చేసిన ఆరోపణలు సంచలనంగా మారాయి. ఓటర్ లిస్టుపై రాహుల్ గాంధీ మాత్రమే కాదు మేమూ ఎంక్వైయిరీ చేశామని ఇందులో రాహుల్ గాంధీ సొంత నియోజకవర్గం రాయబరేలీలోనే 2 లక్షల ఓట్ల అవకతవకలు జరిగాయని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. ఈ విషయంలో తాము రాహుల్ గాంధీ ప్రాతినిథ్యం రద్దు చేయాలని ఈసీని కోరబోతున్నామని హాట్ కామెంట్స్ చేశారు. ఓట్ల చోరీ అంశం దేశ రాజకీయాలను ఓ కుదుపు కుదుపున్న వేళ రాహుల్ ప్రాతినిథ్యం రద్దు కోసం తాము ప్రయత్నిస్తామని బీజేపీ ఎంపీ చెప్పడం రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ రేపుతోంది.

ఇవాళ నాంపల్లిలోని బీజేపీ స్టేట్ ఆఫీస్ లో మీడియాతో మాట్లాడిన రఘునందన్ రావు సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. ఓటు చోరీ పంచాయతీ మొదలయ్యాక రాయబరేలీతో పాటు ప్రతిపక్ష పార్టీలు గెలిచిన కొన్ని స్థానాల్లో మా కార్యకర్తలను డోర్ టు డోర్ పంపి ఎంక్వయిరీ చేశామన్నారు. మా సర్వేలో రాహుల్ గాంధీ ప్రాతినిథ్యం వహిస్తున్న రాయబరేలీ ఓటర్ లిస్ట్ లోని 2 లక్షల ఓట్లుపై అనుమానాలు కలిగాయన్నారు. ఇక్కడ 71,977 ఓటర్లు ఫేక్ అడ్రస్ తో ఉన్నారని, లోక్ సభ ఎన్నికలకు ముందు 92,747 మంది బల్క్ గా కొత్తగా ఓటర్లు చేరారన్నారు. 52 వేల ఫేక్ బర్త్ సర్టిఫికెట్ తో ఓటర్లు నమోదు అయినట్లు గుర్తించామన్నారు. ఇక ప్రియాంక గాంధీ ప్రాతినిథ్యం వహిస్తున్న వాయనాడ్ లోక్ సభ నియోజకవర్గం ఓటర్ జాబితాపై కూడా మాకు అనుమానాలు ఉన్నాయన్నారు. ఇక్కడ 93,499 మంది ఒక వర్గం వారు ఓటర్లు వేశారన్నారు. బెంగాల్ లో మమతా బెనర్జీ అల్లుడు అభిషేక్ బెనర్జీ ప్రాతినిథ్యం వహిస్తున్న డైమండ్ అర్బర్, అఖిలేశ్ యాదవ్ తో పాటు ఆయన సతీమణి డింపుల్ యాదవ్ ప్రాతినిథ్యం వహించిన ఓటర్ జాబితాపై మాకు అభ్యంతరాలు ఉన్నాయన్నారు. ఆన్ రికార్డుగా బీజేపీ ఎంపీగా ఈ వ్యాఖ్యలు నేను చేస్తున్నానని సంచలన వ్యాఖ్యలు చేశారు.

ఈ దేశంలోని ఏ వ్యవస్థల పట్ల కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీ నాయకుడు లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి నమ్మకం లేకపోవడం దురదృష్టకరం అని రఘునందన్ రావు మండిపడ్డారు. ఈ దేశంలో బ్యాలెట్ పేపర్ల వద్దని ఈవీఎంలను తీసుకురావాలని మొట్టమొదటి సారిగా ప్రతిపాదన చేసిందే రాహుల్ గాంధీ తండ్రి రాజీవ్ గాంధీ అని అన్నారు. తండ్రి బ్యాలెట్ ను తప్పువడితే కొడుకు ఈవీఎంలను తప్పుబడుతున్నారని వీళ్లను చూశాక కాంగ్రెస్ కరాబ్ అయిందని ప్రజలు అనుకుంటున్నారని సెటైర్ వేశారు.

ఇది అర్థం చేసుకోవడానికి రాహుల్ గాంధీకి మరికొంత సమయం పడుతుందన్నారు. ఈవీఎంలపై ఆరోపణలు చేస్తున్న రాహుల్ గాంధీకి దమ్ముంటేఎంపీ పదవికి రాజీనామా చేయాలని సవాల్ విసిరారు. బ్యాలెట్ పేపర్లతో బై ఎలక్షన్స్ కు రావాలన్నారు. బ్యాలెట్ పేపర్లకు, ఈవీఎంల విషయంలో ఒక్కసారైనా రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ శాస్త్రీయమైన అధ్యయనం చేశారా అని నిలదీశారు. బీజేపీ కూడా మొదట్లో ఈవీఎంలో వ్యతిరేకించిందని కానీ మా పార్టీ సైంటిఫిక్ స్టడీ చేసిన తర్వాత ఈవీఎంలను స్వాగతించిందని చెప్పారు. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వచ్చిన రోహింగ్యాల ఓటు హక్కులను రద్దు చేస్తారనే భయంతోనే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పై ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు.

బిహార్ లో ఓటమిని ముందే పసిగట్టి ఆడలేక మద్దెల ఓడు అన్నట్లుగా కాంగ్రెస్ ఇప్పటి నుంచే ఏడ్పు మొదలు పెట్టిందన్నారు. దొంగ ఓట్లను అరికట్టేందుకే ఎన్నికల కమిషన్ ఎస్ఐఆర్ ను తీసుకువచ్చిం దన్నరు. నరేంద్ర మోడీ నేతృత్వంలో భారత దేశం ప్రపంచస్థాయిలో శక్తివంతంగా మారుతుంటే ఓర్వలేక విదేశీ శక్తులతో కలిసి కొంత మంది చేస్తున్న కుట్రలో భాగమే ఇదంతా అన్నారు. డీప్ స్టేట్ పేరుతో ఈ కుట్ర జరుగుతోందన్నారు. సొరెన్ అనే దళారితో డబ్బులతో ఈ దేశంలోని మీడియాను, సంస్థలను ఎజెన్సీలను వాడుకుని ఈ దేశ ప్రతిష్టను దెబ్బతీయాలనే కుట్రలో రాహుల్ గాంధీ పావుగా మారారని ఆరోపించారు.

# హైడ్రా మీరేమైనా యుద్ధానికి వెళ్తున్నారా..?

- రేవంత్ సర్కార్ హైదరాబాద్‌లో హైడ్రా వ్యవస్థను తీసుకువచ్చింది
- ఆక్రమణల చెర నుంచి ప్రభుత్వ భూములను కాపాడటమే దీని లక్ష్యం
- చట్టబద్ధత కల్పించడం కోసం ప్రత్యేకంగా జీవో కూడా జారీ చేశారు
- హైడ్రా కోసం పోలీస్ స్టేషన్, సిబ్బందిని కూడా కేటాయించారు
- హైడ్రాపై తెలంగాణ హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది
- హైడ్రా వాహనాల రంగులపై కూడా ప్రశ్నల వర్షం కురిపించింది
- ప్రజలను ఎందుకు ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ ప్రశ్నించింది




**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
హైదరాబాద్‌లో అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడం.. ఆక్రమణల చెర నుంచి ప్రభుత్వ భూములు, చెరువులను ఆక్రమణల నుంచి విడిపించడం కోసం రేవంత్ సర్కార్ హైడ్రా వ్యవస్థను తీసుకువచ్చింది. దీనికి చట్టబద్ధత కల్పించడం కోసం ప్రత్యేకంగా జీవో కూడా జారీ చేశారు. హైడ్రా కోసం పోలీస్ స్టేషన్, సిబ్బందిని కూడా కేటాయించారు. అక్రమ నిర్మాణాలపై హైడ్రా కొరడా ఝుళిపిస్తోంది. ఇదిలా ఉంటే హైడ్రాపై తెలంగాణ హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. దాని పని తీరు, హైడ్రా వాహనాల రంగులపై కూడా ప్రశ్నల వర్షం కురిపించింది. ఆ వివరాలు..ప్రభుత్వ స్థలాలను కాపాడటం, చెరువుల్లో ఆక్రమణలు తొలగించే సమయంలో ప్రజలను ఎందుకు ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ హైకోర్టును హైడ్రాను ప్రశ్నించింది. హడావుడి లేకుండా నెమ్మదిగా మీ పని మీరు చేసుకోలేరా.. ఎలా పడితే అలా వెళ్తారా.. మీరు వాడే వాహనాలకు అలాంటి అసహజ రంగులు ఎందుకు.. మీరేమైనా యుద్ధానికి వెళ్తున్నారా.. ఎందుకంత హడావుడి అంటూ ప్రశ్నలు సంధించింది.

రంగారెడ్డి జిల్లా, ఖాజాగూడలోని తమ్మడిగుంట ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న ప్రైవేటు వారికి చెందిన స్థలంలో ఉన్న చెరువు పునరుద్ధరించేందుకు హైడ్రా చర్యలు చేపట్టింది. అయితే దీనిపై ప్రైవేటు వ్యక్తులు కోర్టును ఆశ్రయించడంతో.. చెరువు పునరుద్ధరణ పనులపై యథాతథస్థితి కొనసాగించాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే హైడ్రా వాటిని ఉల్లంఘించి పనులు కొనసాగించడానని సవాలు చేస్తూ.. ఎస్ వెంకటేశ్వరరావు అనే వ్యక్తి కోర్టు ధిక్కరణ పిటిషన్‌తో పాటుగా రిట్ పిటిషన్ కూడా దాఖలు చేశారు.

దీనిపై బుధవారం నాడు జస్టిస్ బి. విజయ్‌సేన్ రెడ్డి విచారణ చేపట్టారు. ఈసందర్భంగా పిటిషనర్ తరఫు న్యాయవాది మాట్లాడుతూ.. ఇరుపక్షాలు యథాతథస్థితిని పాటించాలని న్యాయస్థానం జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను హైడ్రా ఉల్లంఘించడం ద్వారా కోర్టు ధిక్కరణకు పాల్పడిందని వెల్లడించారు. అనంతరం ప్రభుత్వం తరఫున ప్రత్యేక న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ.. పిటిషనర్‌కు చెందిన ఆరు ఎకరాల స్థలంలో ఎలాంటి పనులు చేపట్టమని.. కానీ మిగిలిన ప్రాంతంలో పనులు చేయడానికి అనుమతించాల్సిందిగా కోర్టును విన్నవించారు.

ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు ఆపై కీలక వ్యాఖ్యలు చేసింది. కోర్టు ఉత్తర్వులను అమలు చేసే అంశంలో అధికారులు లెక్క లేకుండా ప్రవర్తిస్తున్నారు. ఇలాగే ఉంటే భవిష్యత్తులో ఏదో ఒక రోజు కోర్టు ఉత్తర్వులంటే ఏమిటో మీకు తెలిసేలా చేస్తాం. అప్పుడు కోర్టుకున్న అధికారం ఏంటో మీకు అర్థం అవుతుంది. హైడ్రా కమిషనర్‌కు కోర్టు ఉత్తర్వుల ప్రాధాన్యం ఏంటో తెలుసని చెప్పుకొచ్చింది.

ఎఫ్‌టీఎల్ పరిధి అంటూ ఇంకెన్నాళ్లు ఈ వివాదాలను కొనసాగిస్తారు.. దీనిపై ప్రభుత్వం ఒక విధాన నిర్ణయం తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. ఇకవేళ ఎఫ్‌టీఎల్ పరిధిల ప్రైవేటు పట్టా భూమి ఉంటే.. దాన్ని భూసేకరణ చట్టం ద్వారా సేకరించాలి. అప్పుడే వివాదాలకు పరిష్కారం దొరుకుతుంది అని హైకోర్టు సూచించింది. తదుపరి విచారణను సోమవారినికి వాయిదా వేసింది.

# వణుకుతున్న భాగ్యనగరం

- వర్షాల నేపథ్యంలో భాగ్యనగరం భయంతో వణుకుతోంది
- వర్షాల ధాటికి హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి
- లోతట్టు ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయి
- అధికారులు మూసీ పరివాహక ప్రాంతాల్లో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు
- హిమాయత్ సాగర్ 10 గేట్లను అధికారులు తెరిచారు
- మూసీ పరివాహక ప్రాంతాల్లో రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు అధికారులు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వర్షాల కురుస్తున్న నేపథ్యంలో భాగ్యనగరం భయంతో వణుకుతోంది. వర్షాల ధాటికి హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి. లోతట్టు ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయి. జనజీవనం స్తంభించిపోయింది. అధికారులు సహాయక చర్యలు చేపడుతున్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ.. సమస్యలకు పరిష్కారం చూపుతున్నారు. ఈ మేరకు అధికారులు మూసీ పరివాహక ప్రాంతాల్లో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.

ఈ నేపథ్యంలో హిమాయత్ సాగర్ 10 గేట్లను అధికారులు తెరిచారు. దీంతో కుల్సుంపురా ప్రాంతంలోని మూసీ నది రోడ్డును వరదనీరు ముంచెత్తింది. వెంటనే అధికారులు రోడ్డును మూసివేసి వాహనాలను దారి మళ్లించారు. అయితే గేట్లు ఓపెన్ చేయడంతో నీటితోపాటు పురుగులు, పాములు సైతం రోడ్లపైకి కొట్టుకువస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హిమాయత్ సాగర్ నుంచి మూసీ నదిలోకి వరద నీరు వదలడంతో పురాణ పుల్ స్మశాన వాటికలోకి నీరు వచ్చి చేరింది. దీంతో అంత్యక్రియలకు విఘాతం చోటుచేసుకుంది.

అయితే, తాజాగా మూసీ పరివాహక ప్రాంతాల్లో రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు అధికారులు. హిమాయత్ సాగర్ గేట్లు ఎత్తడంతో ఉగ్రరూపం దాల్చింది మూసి. దీంతో జియాగూడ, పురానా పూల్ రోడ్డు మార్గం పూర్తిగా నీట మునిగింది. చాదర్ ఘాట్, శంకర్ నగర్ బస్తీలలో మూసీ వరదనీరు ఇళ్లలోకి చేరింది. దీంతో అధికారులు అక్కడి ప్రజలను ఇళ్లను ఖాళీ చేయిస్తున్నారు. వారందరినీ పునరావాస కేంద్రాలకు తరలించే ప్రయత్నం చేస్తున్నారు.

కాగా, బేగంబజార్ మార్కెట్‌లోని సంతోషిమాత దేవాలయం సమీపంలో ఉన్న 100 సంవత్సరాల పురాతన భవనం గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఇవాళ ఒక్కసారిగా కూలిపోయింది. ఈ పురాతన భవనంలో గత 20 సంవత్సరాలుగా ఎవరూ నివాసం ఉండడం లేదు. ప్రస్తుతం ఖాళీగానే ఉంది. అయితే ప్రమాదం జరిగినప్పుడు పరిసర ప్రాంతాల్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ విషయం తెలుసుకున్న జీహెచ్ఎంసీ అధికారులు భవన శిథిలాలను తొలగిస్తున్నారు. అదేవిధంగా గోషామాల్ నియోజవర్గంలో పురాతన భవనాల్లో వ్యాపారాలు చేస్తున్న వారిని వెంటనే దుకాణాలను ఖాళీ చేసి వెళ్లాల్సిందిగా అధికారులు విజ్ఞప్తి చేశారు.

# స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లలో అపశ్రుతి

- స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లలో విషాద ఘటనలు చోటుచేసుకున్నాయి
- ముగ్గురు విద్యార్థులు, ఒక అటెండర్‌కు కరెంట్ షాక్ తగిలింది
- జెండా రాడ్‌ను కిందికి తెస్తుండగా ఈ ప్రమాదం సంభవించింది
- గాయపడిన నలుగురినీ వెంటనే మహదేవ్‌పూర్ ఆసుపత్రికి తరలించారు
- మెరుగైన చికిత్స కోసం భూపాలపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు
- ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు పాటించాలి

(మొదటి పేజీ తరువాయి)
తరలించారు. అదృష్టవశాత్తు.. వారు ప్రస్తుతం క్షేమంగానే ఉన్నట్లు సమాచారం.

**సిద్దిపేటలో కార్మికుడి మృతి...**
ఇదే సమయంలో.. సిద్దిపేట జిల్లా, చేర్యాల మండలం, వేచరేణి గ్రామంలో జరిగిన మరో విషాదకర సంఘటనలో.. జెండా పైపు ఏర్పాటు చేస్తుండగా గ్రామ పంచాయతీ కార్మికుడు మెయిన్ పాషా (35) విద్యుత్ షాక్‌కు గురై మరణించాడు. అతడిని వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ రెండు సంఘటనలు స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్ల సమయంలో భద్రతా లోపాలపై తీవ్ర ఆందోళనలను పెంచుతున్నాయి. ముఖ్యంగా భారీ వర్షాల నేపథ్యంలో విద్యుత్ ప్రమాదాలు పెరిగే అవకాశం ఉన్నందున, అధికారులు, ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

**ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు...**
ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి. విద్యుత్‌కు సంబంధించిన పనులను ఎప్పుడూ అర్హత కలిగిన ఎలక్ట్రీషియన్ల పర్యవేక్షణలోనే చేయించాలి. ముఖ్యంగా వర్షాకాలంలో విద్యుత్ స్తంభాలు, వైర్ల దగ్గరకు పిల్లలు, ప్రజలు వెళ్లకుండా చూడాలి. పాఠశాలలు, ఇతర సంస్థలు స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లు చేసేటప్పుడు.. పనులన్నీ పూర్తి భద్రతా ప్రమాణాలతో జరిగేలా పర్యవేక్షించాలి.

విద్యార్థులను విద్యుత్ సంబంధిత పనులకు దూరంగా ఉంచడం శ్రేయస్కరం. అధికారులు సైతం ప్రజలకు, సంస్థలకు ఈ విషయంలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కారణం ఏంటంటే.. ఏ చిన్న నిర్లక్ష్యం అయినా.. నిండు ప్రాణాలు గాల్లో కలిసిపోతాయి. అందుకే ఏర్పాట్లు చేసే క్రమంలో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది.




vishalabharathi Telugu Daily
విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం
15.08.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





## పెయింట్ గ్యాలరీ ప్రారంభోత్సవంలో కళ్లెం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ జాతీయ రహదారికి ఆనుకొని నీలాద్రి హాస్పటల్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీనివాసబిఎంటర్ప్రైసెస్‌బిపెయింట్ - గ్యాలరీ ప్రారంభోత్సవంలో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ హయత్ నగర్ డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అత్యాధునికతో పెయింట్ గ్యాలరీ ఏర్పాటు చేసిన మధుసూదన్ కి శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించడం జరిగినది.
అదేవిధంగా రానున్న రోజుల్లో వ్యాపార రంగంలో రాణించి మరిన్ని పెయింట్ గ్యాలరీలు ఏర్పాటు చేసే విధంగా ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా వారిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.
ఈ యొక్క కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్,హయత్ నగర్ మణికంఠ బ్రాడ్బ్యాండ్ ప్రొప్రేటర్ పాండాల ఆంజనేయులు గౌడ్, ముత్యాల శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రాజీవ్ గాంధీ ఖేల్ ఉత్సవ్ రన్ పోస్టర్ ఆవిష్కరణ

### టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్

**ఎల్బీనగర్, విశాలభారతి:**
మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆల్ ఇండియా రాజీవ్ గాంధీ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఈనెల 20న నిర్వహించనున్న "రాజీవ్ గాంధీ ఖేల్ ఉత్సవ్ రన్ " కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ఈరోజు ఎల్బీనగర్ లో ఆవిష్కరించారు. కొత్తపేట నుంచి సరూర్నగర్ స్టేడియం వరకు రన్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు స్పోర్ట్స్ ఫెడరేషన్ అధ్యక్షులు దొంతి వినోద్ కుమార్, జనరల్ సెక్రెటరీ శ్రీపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ కోశాధికారి రాజశేఖర్ రెడ్డి, నాయకులు దేరంగుల కృష్ణ, గణేష్ రెడ్డి , భీమిలి రామకృష్ణారెడ్డి, ఓరుగంటి నరేష్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కొండోజు శ్రీనివాస్, కారుకొండ శివకుమార్, సతీష్, నరసింహ, జక్క సందీప్, జనార్ధన్ కురుమ తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ సార్.. నన్ను ఆదుకోండి

**తుంగతుర్తి, విశాలభారతి:**
సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల పరిధిలోని వెలుగు పెల్లి గ్రామానికి చెందిన మురిగందుల వెంకన్న ఈ సీజన్లో కష్టపడి మూడు ఎకరాలు వరి పైరు నాటు పెట్టారు. అకాల కుంభవృష్టితో, రుద్రమ్మ చెరువు ఉగ్రరూపం దాల్చడంతో, వరద ప్రవాహానికి మూడు ఎకరాలు పూర్తిగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 60 వేలకు పైగా నష్టం జరిగినట్లు తెలిపారు. తక్షణమే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పేద రైతుల ప్రయోజనాల దృష్ట్యా, జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో పరిశీలించి, వంట నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అకాల వర్షంతో గ్రామాల్లో చెరువులు, కుంటలు పొంగిపొర్లి, వందల ఎకరాల్లో రైతులు వరి పంటలు నష్టపోయినట్లు పేర్కొంటున్నారు



## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి

**ఆర్మూర్, విశాలభారతి:**
నందిపేట మండలంలోని ఉజ్వల హై స్కూల్ లో ముందస్తుగా ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను గురువారం నిర్వహించారు. విద్యార్థులు చిన్ని కృష్ణుడు, గోపికమ్మ వేషాధారణ లతో ఆకట్టుకున్నారు. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు. స్కూల్ ఆవరణలో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గోజురి అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయులు వికాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న గీత కాన్వెంట్ కరస్పాండెంట్

**ఆర్మూర్ ,విశాలభారతి:**
నందిపేట్ మండల కేంద్రంలోని గీత కాన్వెంట్ కరస్పాండెంట్ కానూరి గంగాసాగర్ కుసోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా అందజేసేఅంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డు 2025 పురస్కారాన్ని విద్యారంగ విభాగంలో అందుకున్నారు. గత 28 సంవత్సరాల నుండి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు చదువుతోపాటు అన్ని రంగాలలో విద్యార్థులను తీర్చి దిద్దినందుకు ఈ పురస్కారం వరించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సునీల్ కుమార్ , పద్మ కమలాకర్, కొప్పుల విజయ్ కుమార్, సపా పండరి, బ్యాగరీ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



## ఔటర్ పై కారు బోల్తా

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
ఔటర్ రింగ్ రోడ్డుపై ఓ కారు అదుపుతప్పి బోల్తా పడిన సంఘటన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం మధ్యాహ్నం జరిగింది. వివరాల ప్రకారం.. శంషాబాద్ పెద్ద గోల్కొండ ఔటర్ రింగ్ రోడ్డు పైనుంచి గచ్చిబౌలి వైపు అతివేగంగా వెళ్తున్న కారు అదుపుతప్పి డివైడర్ను ఢీకొని బోల్తా పడింది. వాహనంలో ఉన్న పలువురికి గాయాలైనట్లు సమాచారం. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.



# హిమాయత్ సాగర్ 8 గేట్లు ఎత్తిన అధికారులు



**రాజేంద్రనగర్, విశాలభారతి:**
తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో హైదరాబాద్ పట్టణ ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు హిమాయత్ సాగర్ లకు వరద నీరు పోటెత్తింది ఇప్పటికే హిమాయత్ సాగర్ నిండుకుండలా మారడంతో హిమాయత్ సాగర్ పూర్తి నీటిమట్టం చేరుకోవడంతో అధికారులు దిగువకు నీటిని వదలడం జరిగింది నిన్న మొన్నటి వరకు హిమాయత్ సాగర్ నాలుగు గేట్లను పైకెత్తి దిగువకు నీటిని విడుదల చేశారు కానీ ఎగువ ప్రాంతం నుంచి నీటి ప్రవాహం పెరగడంతో ఈరోజు హిమాయత్ సాగర్ ఎనిమిది గేట్లను పైకెత్తి దిగువకు నీటిని వదలడం జరిగింది. దీనికి సంబంధించి లోతట్టు ప్రాంతాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. సాగర్ మొత్తం నీటిమట్టం 1763. 5 ఫీట్లు కాగా ప్రస్తుతం 1762.1 పిట్ల మేర నీరు ఉంది. ఇన్ఫ్లో 17 వేల క్యూసెక్కులు, అదేవిధంగా అవుట్ ఫ్లో పదివేల క్యూసెక్కులు ఉంది. ఈ నీటి విడుదల చేయడంతో రాజేంద్రనగర్ లోని ఔటర్ రింగ్ రోడ్ పక్కన ఉన్న సర్వీస్ రోడ్లు పూర్తిగా మూసి వేయడం జరిగింది అక్కడ ఎవరు వెళ్లకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కార్యకర్తలను గెలిపించడమే ఝాన్సీ,యశస్విని రెడ్డి లక్ష్యం

**తొర్రూరు, విశాలభారతి:**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ప్రజా ప్రతినిధులుగా చేయడమే ఝాన్సీ యశస్విని రెడ్డి లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య అన్నారు. తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలు నాయకులను ఝాన్సీ యశస్విని రెడ్డిలు గుర్తిస్తారని అన్నారు. కాంగ్రెస్ పథకాలను ప్రజల్లో తీసుకుపోయి ప్రచారం చేయాలని అన్నారు. గత శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని ఎలా గెలిపించారో రాబోయే ఎన్నికల్లో వారు కష్టపడి కార్యకర్తలను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పేద బడుగు బలహీన వర్గాల కోసమే నిరంతరం ప్రజల మధ్యలో ఉండి సేవలందించి అభివృద్ధి చేస్తున్నారని అన్నారు.
ఝాన్సీ యశస్విని రెడ్డిలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కాంగ్రెస్ జెండాకు అండగా ఉన్నారని, పార్టీ లైన్ దాటిన వారిపై చర్యలు తీసుకుంటారని అన్నారు. పాలకుర్తిలో 40 ఏళ్ల చరిత్రను తిరగరాసిన వ్యక్తులపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ కోసం ఎంతమంది బలైన కాంగ్రెస్ పార్టీ గుర్తించి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ఇచ్చిందన్నారు. రాజీవ్ గాంధీ కంప్యూటర్ యుగాన్ని తీసుకొచ్చి లక్షలాది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని అన్నారు. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశాడని అన్నారు. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు ఉంటుందని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలను గెలిపించేందుకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, ఎస్టి సేల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవి నాయక్, నాయకులు అలువాల సోమయ్య, బిజ్జాల అనిల్, గోపి నాయక్, సురేందర్ నాయక్, పరశురాములు, రమేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



◆ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య

## ఆటో ఢీకొని వ్యక్తి మృతి



**కీసర, విశాలభారతి:**
కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి రోడ్డు దట్టుతున్న సమయంలో వ్యక్తిని డికొన్న ఆటో తలకు బలమైన గాయం కావడంతో వ్యక్తి అక్కడికి అక్కడే మృతి చెందాడు. కీసర సి ఐ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి చిర్యాల్ గ్రామానికి చెందిన జూపల్లి మహేష్ (52) డబుల్ బెడ్ రూమ్ వద్ద తన కుటుంబంతో కలిసి నివసిస్తున్నాడు. ఇంట్లో సరుకులు అయిపోయాయి అని సరుకుల కోసం తన సైకిల్ పై కీసరకు వచ్చి సరుకులు తీసుకొని ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో జలాల్ పురం సుధాకర్ రెడ్డి ఇంటి ముందు మహేష్ రోడ్డు దాటుతున్న సమయంలో కీసర వైపు వేగంగా వస్తున్న %ూ 24 ు% 8223 నంబర్ గల ఆటో ఒక్కసారిగా మహేష్ ను డి కొట్టింది. ఈ ప్రమాదంలో మహేష్ తలకు బలమైన గాయం కావడంతో కోమాలోకి వెళ్ళాడు అక్కడే ఉన్న స్థానికులు 108 లో చికిత్స నిమిత్తం గాంధీ హాస్పటిల్ కి తరలించారు. చికిత్స పొందుతున్న జూపల్లి మహేష్ అర్ధరాత్రి చనిపోయాడు. ఈ మేరకు మృతిని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన కీసర పోలీసులు. కీసర సి ఐ అనజనేయులు మాట్లాడుతూ అతివేగమే ఈ ప్రమాదానికి కరణం అని అన్నారు. త్వరలో ట్రాఫిక్,ఆర్టీఏ అధికారులతో కలిసి ఆటో యూనియన్స్ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేస్తాం అని అన్నారు. వారి వారి వాహనాలకు ఫిట్ నెస్,ఇన్సూరెన్స్, డ్రైవర్స కి డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నాయా అని కూడా చూడాల్సిన అవసరం ఉంది అన్నారు.

## హైదరాబాద్‌లో బీహార్ తుపాకులు

**ఎల్బీనగర్, విశాలభారతి:**
బీహార్ కు చెందిన తుపాకుల విక్రయ ముఠాకు చెందిన కీలక వ్యక్తిని రాచకొండ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. చెర్లపల్లి పోలీసులు, మల్కాజిగిరి ఎస్వోటీ పోలీసులు నిర్వహించిన జాయింట్ ఆపరేషన్ లో అంతర్ రాష్ట్ర ఆయుధ విక్రయ ముఠా నాయకుడు పట్టుబడ్డారు. ఈ ఘటనలో బీహార్ కు చెందిన శివకుమార్ (32) అనే వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు మీడియాకు వివరించారు. ఈ ముఠాలో మరో సభ్యుడైన బీహార్ కే చెందిన కృష్ణ పాశ్వాన్ అనే వ్యక్తి పరారీలో ఉన్నట్లు చెప్పారు. అరెస్ట్ చేసిన నిందితుని నుంచి మూడు దేశవాలీ తుపాకులను, 10 తూటాలను, ఓ మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. బీహార్ కు చెందిన శివకుమార్ హైదరాబాద్ లోని మేడిపల్లిలో గల ఓ ఎరువుల కంపెనీలో హమాలీగా పనిచేస్తూ ఆయుధాలు తయారు చేసి, హైదరాబాద్ లో విక్రయించి సులభంగా డబ్బు సంపాదించడానికి పథక రచన చేశాడన్నారు. తనబావమరిది కృష్ణ పాశ్వాన్ తో కలిసి శివకుమార్ ఆయుధాల విక్రయానికి పథక రచన చేశాడని, ఇతను గతంలో నేర చరిత్రను కలిగి ఉన్నట్లు రాచకొండ సీపీ సుధీర్ బాబు పేర్కొన్నారు. ఇటీవల రాఖీ పండుగకు బీహార్ వెళ్లిన శివకుమార్ అక్కడి నుంచి ఆయుధాలను తీసుకువచ్చి అక్రమంగా విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా, విశ్వసనీయ సమాచారం మేరకు అరెస్ట్ చేశామన్నారు. అక్రమంగా ఆయుధాలను కలిగి ఉండడం తీవ్ర నేరమని, ఇటువంటి వ్యక్తుల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పోలీసులకు సమాచారం అందించి శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని సుధీర్ బాబు ఈ సందర్భంగా కోరారు.



## హర్ ఘర్ తిరంగా ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్ కళ్లెం



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న హర్ ఘర్ తిరంగా ర్యాలీ కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి - జేఎన్టీయూ నుండి ప్రారంభమైన తిరంగా ర్యాలీ లో పాల్గొన్న హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హయత్ నగర్ భాజపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ లో దారుణం







- విద్యార్థుల మూతికి స్టిక్కర్స్ తో, కండ్లపై, చెంపలపై పెన్సిల్‌తో కొడుతూ క్లాస్ టీచర్ రాక్షసానందం
- తల్లిదండ్రులను పిలిపించి దాడి చేయించిన స్కూల్ యాజమాన్యం

**ఎల్బీనగర్, విశాలభారతి:** ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ పరిధిలో ని ఓ ప్రైవేట్ స్కూల్ లో దారుణం జరిగింది. రెండవ తరగతి చదువుతున్న విద్యార్థిని ని స్కూల్ టీచర్ దారుణంగా కొట్టడం తో విద్యార్థి భయభ్రాంతులకు గురయ్యాడు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే ఎల్బీనగర్ నియోజకవర్గం మనసురాబాద్ డివిజన్ పరిధిలోని బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ లో దారుణం చోటుచేసుకుంది. ఆరు సంవత్సరాల వయసు ఉన్న రెండవ తరగతి చదువుతున్న సాయి నందన్ అనే విద్యార్థిని క్రమశిక్షణ పేరుతో స్కూల్ టీచర్ భయభ్రాంతులకు గురిచేసింది. పిల్లవాడు గత కొద్ది రోజులుగా ఇంట్లో విచిత్రంగా ప్రవర్తించడం తో అనుమానం వచ్చిన తల్లిదండ్రులు ఓ సైకియాట్రిస్ట్ దగ్గరికి తీసుకువెళ్లగా స్కూల్లోనే ఏదో ఘటన జరిగి ఉంటుంది అనడంతో విద్యార్థి తల్లిదండ్రులు స్కూల్లో జరుగుతున్న విషయాల గురించి ఆరా తీశారు.ఎంతో కష్టపడి స్కూల్ సీసీటీవీ ఫుటేజ్ పరిశీలించి చూడగా జరిగిన వాస్తవం వెలుగులోకి వచ్చింది. క్రమశిక్షణ పేరుతో క్లాస్ టీచర్ చిన్న చిన్న పిల్లలను కఠినంగా శిక్షించడం సీసీటీవీ ఫుటేజ్ ద్వారా తెలిసింది. విద్యార్థిని దారుణంగా కొట్టి అరవకుండా విద్యార్థి నోటికి ప్లాస్టర్ వేసి మరీ చిత్రహింసలు పెడుతూ.. పెన్సిల్ తో కళ్ళలో గుచ్చటం, డస్టర్ తో కొట్టడం చేయడంతో విద్యార్థి తల్లిదండ్రులు విషయాన్ని చైల్డ్ వెల్ఫేర్ చైర్మన్ ని ఆశ్రయించారు.తల్లిదండ్రులు ఉన్నతాధికారులను ఆశ్రయించారనే సమాచారం తెలుసుకున్న స్కూల్ యాజమాన్యం సమస్యని పెద్దది చేయొద్దు ఏదైనా ఉంటే కూర్చొని మాట్లాడదాం అని విద్యార్థి తల్లిదండ్రులను స్కూల్ కి పిలవడంతో కుటుంబ సభ్యులందరూ కలిసి అక్కడికి వెళ్లారు. వెళ్లిన వెంటనే అప్పటికే దాడికి సిద్ధంగా ఉన్న దాదాపు 30 మంది ప్రైవేటు సెక్యూరిటీతో మీ దగ్గర ఉన్న ఫోటోలు వీడియోలు ఇవ్వాలని తల్లిదండ్రులపై దాడి చేశారు. దీంతో భయభ్రాంతులకు గురైన విద్యార్థి తండ్రి 100కు డయల్ చేయడంతో వనస్థలిపురం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కొంతమందిని అదుపులోకి తీసుకున్నారు. విషయం తెలుసుకున్న విద్యార్థి నాయకులు ఘటనా స్థలానికి చేరుకుని తల్లిదండ్రులు విద్యార్థి నాయకులు పాఠశాల ఆవరణలో బయటాయించి ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ గతంలో కూడా ఈ పాఠశాలపై అనేక ఆరోపణలు ఉన్నాయని తీవ్రంగా ఆరోపించారు. కరోనా సమయంలో ఆన్లైన్ క్లాసుల పేరిట అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను ఇబ్బందులు పాలు చేశారని విద్యార్థి నాయకులు అన్నారు. వెంటనే విద్యాశాఖ మంత్రి ఈ విషయంలో స్పందించి సదరు స్కూల్ ని వెంటనే సీజ్ చేయాలని..స్కూల్ కి ఉన్న పర్మిషన్లను వెంటనే రద్దు చేయాలని విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు మళ్లీ మళ్లీ పునరావృతం కాకుండా ప్రభుత్వం స్కూల్ యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని కోరారు.




# నల్లగొండకి తలమానికం కానున్న ఫుట్ ఓవర్ బ్రిడ్జ్




- రూ.5 కోట్లతో నేషనల్ హైవే నిధుల ద్వారా నిర్మాణం
- శంకుస్థాపన చేనున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- నిధుల మంజూరు పట్ల కేంద్ర మంత్రి గడ్కర్ కి రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి కృతజ్ఞతలు

**నల్లగొండ, విశాలభారతి:** పట్టణంలోని దేవరకొండ రోడ్ లో సెయింట్ ఆల్ఫోన్సస్ స్కూల్ ముందు నూతనంగా నిర్మించను న్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి నల్లగొండ పట్టణానికి తలమానికం కానుంది. రూ. 5 కోట్లతో నేషనల్ హైవే నిధుల ద్వారా ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జిని నిర్మించ నున్నారు. పాఠశాలలకు వెళ్లే పిల్లలు, పాదాచారు లకు ఇబ్బందులు కలకుండా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కేంద్రమంత్రి నితీష్ గడ్కరి గారిని కలిసి నిధులు మంజూరు చేయించారు. నల్లగొం డ పట్టణంలోని సిద్ధార్థ కాలనీ, మాత టెంపుల్, బిషప్ హౌస్, అబ్బాసియా కాలనీ రోడ్డు దాటే పిల్లలు, పాదాచారులకు ఎలాంటి ప్రమాదాలు జర గకుండా రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా నల్లగొం డ పట్టణంలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ బ్రిడ్జి నిర్మాణానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుక్రవారం ఉదయం 11:30 గంటలకు శంకుస్థాపన చేయనున్నారు.

స్వతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు



- నాటి ఉద్యమం భవిష్యత్తు తరాలకు నాంది
- మాజీ సర్పంచ్ వర్త్యవత్ రాజు నాయక్

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** వర్త్యవత్ రాజు నాయక్ రాష్ట్ర ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యాచారం మండలంలో గురువారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎందరో త్యాగధనుల బలిదానాలు, మరెందరో స్వాతంత్ర్య సమరయోధులు చూపిన చొరవతో నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని పేర్కొన్నారు. వారి త్యాగాలను స్మరిస్తూ మహనీయుల వీరగాథలను రానున్న తరాలు గుర్తుంచుకునేలా స్వాతంత్ర్యం వచ్చి 79 ఏండ్లు అవుతున్న సందర్భంగా , నాటి ఉద్యమంలో మహనీయుల గురించి భవిష్యత్తు తరాలకు, రేపటి పౌరులకు తెలిసేలా కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రజలతోపాటు మీడియా ప్రతినిధులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# బాధిత కుటుంబానికి ఎల్ఓసి కాపీ అందజేత



**ఆర్మూర్, విశాలభారతి:** నందిపేట్ మండలంలోని తల్వేద గ్రామానికి చెందిన లోకసాయరెడ్డి అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరారు. చికిత్స కొరకు ఐదు లక్షల రూపాయల ఎల్ఓసి కాపీని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి గురువారం బాధితుడికి అందజేశారు. తక్షణమే స్పందించి ఎల్వోసీ కాపీ మంజూరు చేయడానికి కృషిచేసిన వినయ్ కుమార్ రెడ్డికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడసంద శ్రీకాంత్, రవి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్ఎన్ఎల్ ఫ్రీడమ్ ప్లాన్ సద్వినియోగం చేసుకోవాలి

**మైత్రి మొబైల్స్ యజమాని సాయికృష్ణ**

**చౌటుప్పల్, విశాలభారతి:** భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని బిఎస్ఎన్ఎల్ మొబైల్ వినియోగదారులకు ప్రత్యేకమైన ఆఫర్ ఫ్రీడమ్ ప్లాన్ ను ప్రారంభం చేశారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని మైత్రి మొబైల్స్ దగ్గర అందుబాటులో ఉన్నట్లు యజమాని సాయికృష్ణ తెలిపారు. అయన మాట్లాడుతు ప్లాన్ సంబందించిన వివరాలు తెలిపిన ప్రకారం ప్లాన్ ధర 1రూ.మాత్రమే, 30 రోజుల పాటు చెల్లుబాటు అవుతుందన్నారు.అన్ని నెట్వర్క్ లకు అపరిమిత ఫ్రీ కాల్స్,ప్రతిరోజు 2జిబీ డేటా,రోజుకు 100ఎస్ఎంఎస్ ఉచితంగా,ఈ ఆఫర్ కొత్త ప్రీపెయిడ్ వినియోగదారులకు, పోర్టబిలిటీ ద్వారా బీఎస్ఎన్ఎల్ లోకి మరేవారికి అవకాశం కల్పిస్తూనట్లు తెలిపారూ దానితోపాటు సిమ్ కార్డు కూడా ఇవ్వనునట్లు ఆయన అన్నారు. ఈ అవకాశం వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఒక ప్రకటనలో కోరారు.





# కశ్మీరులో వరద కల్లోలం

జమ్మూకశ్మీరులో మేఘవిస్ఫోటం (క్లౌడ్ బర్స్ట)తో భారీగా ప్రాణ నష్టం సంభవించింది. కిష్త్వార్ జిల్లాలోని మారుమూల గ్రామం చోసితిలో గురువారం హఠాత్తుగా మేఘవిస్ఫోటం జరగడంతో మెరుపు వరదలు వచ్చాయి.

- 200 మందికి పైగా గల్లంతు!
- మృతుల్లో ఇద్దరు సీఐఎస్ఎఫ్ జవాన్లు
- కిష్త్వార్ జిల్లాలోని చోసితి గ్రామంలో ఘటన
- మాచైల్ మాతా యాత్రికులకిది బేస్‌పాయింట్
- మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం
- వరదల్లో కొట్టుకుపోయిన భక్తుల టెంట్లు, షాపులు
- 120 మందిని కాపాడిన సహాయక సిబ్బంది
- గాయపడ్డవారిలో 28 మంది పరిస్థితి విషమం
- ఘటన అత్యంత బాధాకరం: రాష్ట్రపతి, ప్రధాని
- మెరుపు వరదలకు 46 మంది మృతి!



**విశాలభారతి, ఇంటర్నెట్ డెస్క్:** జమ్మూకశ్మీరులో మేఘవిస్ఫోటం (క్లౌడ్ బర్స్ట)తో భారీగా ప్రాణ నష్టం సంభవించింది. కిష్త్వార్ జిల్లాలోని మారుమూల గ్రామం చోసితిలో గురువారం హఠాత్తుగా మేఘవిస్ఫోటం జరగడంతో మెరుపు వరదలు వచ్చాయి. మాచైల్ మాత ఆలయానికి వెళ్లే యాత్రికులకు ఈ గ్రామమే బేస్ పాయింట్. ఇక్కడ యాత్రికుల కోసం లంగర్ (సామూహిక వంటశాలలు) ఏర్పాటు చేస్తారు. భక్తులు ఇక్కడే వాహనాలు వదిలి, కాలినడకన మాచైల్ మాత గుడికి వెళ్తారు. గురువారం మధ్యాహ్నం ఒక్కసారిగా మెరుపు వరదలు రావడంతో భక్తుల టెంట్లు, దుకాణాలు, వసతి సౌకర్యాలు, సెక్యూరిటీ అవుట్ పోస్టులన్నీ కొట్టుకుపోయాయి. ఈ విషాద ఘటనలో 46 మంది మరణించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే ప్రమాదం ఉందని అధికారులు చెబుతున్నారు. శిథిలాలు, బురద కింద మరింత మంది చిక్కుకొని ఉంటారని భావిస్తున్నట్లు తెలిపారు. ఘటనా స్థలంలో పెద్ద ఎత్తున సహాయక చర్యలు చేపట్టి 167 మందిని కాపాడగా.. వారిలో 38 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు వెల్లడించారు. 200 మందికి పైగా గల్లంతైనట్లు భావిస్తున్నారు. మృతుల్లో ఇద్దరు సీఐఎసఎఫ్ సిబ్బంది కూడా ఉన్నారని చెప్పారు. ఘటనా స్థలంలో ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, పోలీసులు, ఆర్మీ, స్థానిక వాలంటీర్లు ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

చోసితి గ్రామంలో ఎటుచూసినా భయానక దృశ్యాలే కనిపిస్తున్నాయి. హఠాత్తుగా వచ్చిన వరదలకు దాదాపు గ్రామమంతా తుడిచిపెట్టుకుపోయింది. మృతదేహాలు, క్షతగాత్రులతో ఆ ప్రాంతమంతా భీతావహంగా మారింది. గత నెల 25న మొదలైన మాచైల్ మాతా యాత్రలో భాగంగా చోసితి నుంచి భక్తులు కాలినడకన 8.5 కి.మీ. మేర కొండలు ఎక్కుతూ 9500 అడుగుల ఎత్తులో ఉన్న ఈ గుడికి చేరుకోవాల్సి ఉంటుంది. కిష్త్వార్ పట్టణానికి 90 కి.మీ. దూరంలో చోసితి ఉంటుంది. బేస్ పాయింట్‌లో మెరుపు వరదలు సంభవించిన వెంటనే కిష్త్వార్ డిప్యూటీ కమిషనర్ పంకజ్‌కుమార్ శర్మ రంగంలోకి దిగారు. సహాయక బృందాలను అక్కడికి తరలించడంతో పాటు ఆయన స్వయంగా ఘటనా స్థలానికి వెళ్లారు. “కిష్త్వార్‌లోని చోసితిలో మెరుపు వరదలు వచ్చాయి. మాచైల్ మాతా యాత్రకు బేస్ క్యాంప్ కావడంతో పెద్ద ఎత్తున భక్తులు ఉంటారు. భారీగా ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉంది. అధికారులు తక్షణమే రంగంలోకి దిగారు. నా కార్యాలయానికి నిరంతరం సమాచారం అందజేస్తున్నారు” అని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. రెండు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఇప్పటికే చోసితికితరలి వెళ్లాయని, అదనపు బృందాలు, హెలికాప్టర్లను సిద్ధం చేస్తున్నట్లు అధికారులు చెప్పారు. సహాయక చర్యల్లో సైన్యాన్ని కూడా రంగంలోకి దించారు. 300 మంది సైనికులు చోసితిలో సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు అధికారులు తెలిపారు.

# ప్రతి జిల్లాకు కోటి రూపాయలు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు రూ.కోటి రూపాయలు విడుదల చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో ప్రస్తుతం కుండపోత వానలు కురుస్తోన్న సంగతి తెలిసిందే. భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలోని చెరువులు, నదులు, కాలువలు పొంగి పొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురయ్యాయి. వరదల వల్ల అనేక ప్రాంతాల్లో రోడ్డు మార్గాలు దెబ్బతిన్నాయి. మరో మూడు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా కుండపోత వానలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించడంతో తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో.. సహాయక చర్యల నిమిత్తం ప్రతి జిల్లాకు రూ.కోటి విడుదల చేసింది.

తెలంగాణ వ్యాప్తంగా కురుస్తోన్న కుండపోత వానల నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం నాడు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీఎస్ కె.రామకృష్ణరావుతో పాటు జిల్లా కలెక్టర్లు కూడా పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ఆయా జిల్లాలోని పరిస్థితిపై కలెక్టర్లను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. అలానే ముంపు, లోతట్టు ప్రాంతాల్లో చేపట్టాల్సిన రక్షణ,సహాయక చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. కీలక ఆదేశాలు జారీ చేశారు.

మరో మూడు రోజుల పాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించిన నేపథ్యంలో అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి సూచించారు. సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయలు విడుదల చేశామని తెలిపారు. నగరంలో అన్ని జీహెచ్ఎంసీ, ట్రాఫిక్, మున్సిపల్ విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అలానే అధికారుల సెలవులు రద్దు చేసి.. ప్రతి ఒక్కరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.